తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ


భద్రాద్రి కొత్తగూడెం సూర్యాపేట యాద్రాద్రి భువనగిరి

ఆదివారం 01 ఫిబ్రవరి 2026

పేజీలు : 8

Follow :




## నకిలీ డాక్టర్ అరెస్ట్

**భద్రాచలం జనవరి 31 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని యూబీ రోడ్డు లో ముత్తవరపు రాజశేఖర్ బాబు (40) అను వ్యక్తి ఎటువంటి అర్హతలు లేకుండా నకిలీ డాక్టర్ పట్టాలతో ఆయుషీ నర్సింగ్ హోం నిర్వహిస్తున్నాడని రాజశేఖర్ బాబు పై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నట్లు సీఐ నాగరాజు తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డి జిల్లా రాగన్న గూడెం మండలం మన్నెగూడెం గ్రామానికి చెందిన రాజశేఖర్ బాబు భద్రాచలం పట్టణంలో వివి రోడ్డు నందు నివాసముంటూ ఆయుష్ నర్సింగ్ హోమ్ పేరుతో వైద్య నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయుషీ నర్సింగ్ హోం పై జిల్లా వైద్యాధికారి (డీఎంహెచ్వో) ఆదేశాల మేరకు ఆయుషి హాస్పిటల్ పై జిల్లా అదనపు వైద్య మరియు ఆరోగ్య అధికారి డాక్టర్ సాయిబాబు ఆధ్వర్యంలో ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ ఏ రాజేష్ చంద్ర, ఐఎంఏ వైస్ ప్రెసిడెంట్ ఎల్ సురేష్ కుమార్ సభ్యులుగా కూడిన బృందంతో ఆయూషి నర్సింగ్ హోమ్ ను తనిఖీ చేయగా హాస్పటల్ ను నిర్వహిస్తున్న రాజశేఖర్ బాబు కు ఏవిధమైన గుర్తింపు పొందిన వైద్య అర్హతలు గానీ, చెల్లుబాటు అయ్యే మెడికల్ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు గానీ లేకుండా, తాను వైద్యుడినని చెప్పుకొని, తన తల్లి మాధవి సహకారంతో తన తల్లి పేరు మీద అయుష్ నర్సింగ్ హోం హాస్పటల్ ను రిజిస్ట్రేషన్ చేయించుకొని, మాధవి కి తన కొడుకు రాజశేఖర్ డాక్టర్ కాదని తనకు తెలిసి కూడా, తన కొడుకు వైద్య వృత్తిని నిర్వహించడానికి మాధవి ప్రోత్సహించి, సహకరిస్తున్నట్లు తెలిపారు.
రాజశేఖర్ తప్పుడు రీతిలో అక్రమంగా వైద్య వృత్తిని నిర్వహిస్తున్నట్లు నిర్ధారణ అయినదనీ, తనిఖీ బృందానికి రాజశేఖర్ ద్వారా సమర్పించబడిన అన్ని సర్టిఫికెట్లు కూడా నకిలీవని, తనిఖీ బృందం ధృవీకరించి అయూషి నర్సింగ్ హోమ్ అక్రమంగా నిర్వహించబడుచున్న దని, తద్వారా ప్రజారోగ్యానికి, రోగుల భద్రతకు తీవ్రమైన ముప్పు ఏర్పడినదని స్పష్టమైనందున ఈ తీవ్రమైన ఉల్లంఘనలను పరిగణనలోకి తీసుకొని, అయూషి నర్సింగ్ హోమ్ ప్రాంగణాన్ని అదనపు డి ఎం హెచ్ ఓ, భద్రాచలం ఐఎంఏ సమన్వయంతో సీజ్ చేసినట్లు తెలిపారు. తదుపరి అక్రమంగా వైద్య వృత్తిని నిర్వహిస్తున్న సంబంధిత వ్యక్తిపై చట్ట పరమైన చర్యలు చేపట్టుటకు గాను, భవిష్యత్తులో ఇటువంటి అక్రమ వైద్య కార్యకలాపాలు పునరావృతం కాకుండా ప్రజల రక్షణ నిమిత్తం చర్యలు తీసుకొనుటకు, భద్రాచలం పోలీస్ స్టేషన్లో తనిఖీ బృందం ఫిర్యాదు చేయగా సిఐ నాగరాజు శనివారం కేసు నమోదు చేసి నిందితుడు రాజశేఖర్ బాబు (శేఖర్) ను అదుపులోకి తీసుకొని కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.
భద్రాచలం పట్టణం లో నకిలీ వైద్యులు ఉన్నా.. సరైన డాక్యుమెంటేషన్ లేకున్నా, సరైన లైసెన్స్ లేకుండా ప్రాక్టీస్ చేస్తున్న వైద్యుల గురించి ఎవరికైనా ఎలాంటి సమాచారం తెలిసినా స్థానిక పోలీస్ స్టేషన్ లో గాని లేదా వైద్య శాఖ వారికి గాని సమాచారం ఇవ్వవలసినదిగా కోరారు.



## కర్ల రాజేష్ మృతికి కారణమైన పోలీసు శాఖ సంబంధిత శాఖలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి మందకృష్ణ మాదిగ



## మండల స్థాయి సీఎం కప్ క్రీడల సెలక్షన్స్ పూర్తి

**పాలకవీడు( జనంసాక్షి):** సీఎం కప్ 2025 ..26 సంవత్సరా నికి మండల స్థాయి సెలక్షన్స్ లో శనివారం మండల కేంద్రమైన పాలకవీడు నందు పూర్తి చేశారు. గ్రామస్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు మండల స్థాయిలో పోటీలు నిర్వహించి ఎంపికైన క్రీడాకారులను హుజూర్నగర్ నియోజకవర్గ స్థాయికి పంపించడం జరుగుతుంది. ఈ సందర్భంగా వాలీబాల్, కబడ్డీ క్రీడలలో నియోజకవర్గ స్థాయికి అర్హత సాధించిన క్రీడాకారుల జాబితాను తయారుచేసి జిల్లా స్పోర్ట్స్ మరియు యూత్ అధికారికి పంపించడం జరిగిందని. మండల అభివృద్ధి అధికారి లక్ష్మీ, మరియు మండల విద్యాధికారి ఇంజమూరి కాటయ్య తెలిపారు.ఈ సందర్భంగా క్రీడాకారులను అభినందించారు.క్రీడలు మానసిక ఉల్లాసాన్ని శారీరిక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు..వివిధ గ్రామాల నుంచి మండల స్థాయికి ఎంపికైన క్రీడాకారులకు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన వారిని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు సుభాషిని , బోత్తలపాలెం వ్యాయామ ఉపాధ్యాయులు కే నాగయ్య , ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి స్వప్న సైదులు నరేష్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమం

### సీఐ ఆదిరెడ్డి, ఎస్సై శివకుమార్ సూచనలు

### ఎన్నికల కేసులతో ఇబ్బందులే.. శాంతియుతంగా ఓటింగ్ జరగాలి..

### పోలింగ్ కేంద్రంలోకి సెల్ ఫోన్లకు అనుమతి లేదు

**చండూరు జనవరి 31 (జనంసాక్షి)**
చండూరు మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో ఓటరు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆదిరెడ్డి, ఎస్సై శివకుమార్ పాల్గొని ఓటర్లకు, ప్రజలకు పలు కీలక సూచనలు చేశారు. మున్సిపాలిటీ ఎన్నికలను శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలని సీఐ ఆదిరెడ్డి కోరారు. ఎన్నికల సమయంలో ఆవేశాలకు లోనై గొడవలకు దిగవద్దని, ఈ సమయంలో



నమోదయ్యే కేసులు అంత త్వరగా పరిష్కారం కావని, దీనివల్ల భవిష్యత్తులో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు గమనించాలని హెచ్చరించారు.ఎన్నికల నిబంధనల పోలింగ్ కేంద్రానికి 200 మీటర్ల దూరంలోనే వాహనాలను నిలిపివేయాలి.పోలింగ్ కేంద్రం లోపలికి మొబైల్ ఫోన్లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఉండదు.ప్రతి ఒక్క ఓటరు పోలీసుల నిబంధనలు పాటించి, ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# లింగంబంజర శివాలయ భూముల సర్వే

### ౦దేవాదాయ భూముల పరిరక్షణ మనందరి బాధ్యత ౦ఈవో వేణుగోపాలాచార్యులు

**కారేపల్లి, జనవరి31(జనంసాక్షి) :**
కారేపల్లి మండలం లింగంబంజరలోని పురాతన శివాలయ భూముల సర్వేను దేవదాయశాఖ శనివారం చేపట్టింది. ఈవో కొండకింది వేణుగోపాలచార్యులు ఆధ్వర్యంలో వందేళ్ల చరిత్ర ఉన్న పురాతన శివాలయం(శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం) కు చెందిన సర్వే నెంబర్ 362 లో 3.08 ఎకరాల భూమి హద్దులు నిర్ణయించేందుకు గ్రామస్తుల సమక్షంలో అధికారులు సర్వే చేపట్టారు. ఈసందర్భంగా ఈవో మాట్లాడుతూ పాత పహాణి ప్రకారం సర్వే నెం. 362 సర్వే లో మొత్తంగా 11.33 ఎకరాలు విస్తీర్ణం ఉందని దానిలో3.08 ఎకరాలు దేవాలయం కు సంబంధించినదన్నారు. ప్రస్తుతం ఆ భూమి అక్రమణలకు గురై కేవలం దేవాలయం, దేవాలయ ప్రాంగణ 10 గుంటలు వ ా ( త ్ వ ో ు కనిపిస్తుందన్నారు. మిగతా దేవదాయ భూమిని సర్వే ద్వారా గుర్తించి ఎ ా ద ్ ు ల ు నిర్ణయిస్తామని, దీనికి గ్రామస్తులు హద్దుల్లో ఉన్న



రైతుల సహకరించాలనో కారు. సర్వేకు సంబంధించి 362 సర్వే నెంబర్లో ఉన్న 11.33 ఎకరాలకు సంబంధించిన రైతులందరికీ సర్వే నిమిత్తం నోటీసులు ఇచ్చి అందరి సమక్షంలో దేవాదాయ శాఖ ఉన్నతాధికారులు, జిల్లా సర్వే అధికారుల తో హద్దులు పెట్టట జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ కిరణ్ కుమార్, జీపీవో రాందాస్, గ్రామ పెద్దలు పొదిలి గిరి, సూరపురెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి, పురం అంజయ్య, రేళ్ళ సత్యనారాయణ, సూరపురెడ్డి ఇంద్రారెడ్డి, పురం గోవర్ధన్, బదుగుల శ్రీను, మొగిలిచర్ల రాంబాబు, మల్లికార్జునరావు, పురం శంకర్, బొమ్మల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కర్ల రాజేష్ మృతికి కారణమైన పోలీసు శాఖ సంబంధిత శాఖలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

## మందకృష్ణ మాదిగ

**చింతలపాలెం(జనంసాక్షి):**
సూర్యాపేట జిల్లా,చింతలపాలెం మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు రాకేష్ కుమార్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల మహాసభ కు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ల రాజేష్ మృతికి కారణమైన పోలీసు శాఖ సంబంధిత శాఖలపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని,కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనపై ఉత్తమ్ దంపతులు మౌనం వీడాలని,లేదంటే రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు రావాలని మంద కృష్ణ మాదిగ డిమాండ్ చేశారు.కర్ల రాజేష్ మరణానికి కారకులైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని ఉత్తమ్ దంపతులే కాపాడుతున్నారని ఆయన ఆరోపించారు. అక్రమ నిర్బంధం,చిత్రహింసల వల్లే చనిపోయాడని, అందుకు సంబంధించిన బలమైన సాక్ష్యాలు తమ వద్ద ఉన్నాయని చెప్పారు.రాజేష్‌ను చట్టవిరుద్ధంగా కస్టడీలోకి తీసుకుని,తీవ్రంగా చిత్రహింసలు పెట్టడం వల్లే ఆరోగ్యం క్షీణించి మరణించాడ ని అన్నారు.కోదాడ రూరల్ సీఐని సస్పెండ్ చేసిన పోలీసు ఉన్నతాధికారులు,ప్రధాన బాధ్యుడైన ఎస్సై సురేష్ రెడ్డిని మాత్రం సస్పెండ్ చేయడం లేదని విమర్శించారు. సురేష్ రెడ్డిని కాపాడుతున్నది ఉత్తమ్ దంపతులేనని ఆరోపించారు.లాకప్ డెత్ జరిగి 70 రోజులు అయినప్పటికీ ఉత్తమ్ దంపతులు ఎందుకు నోరు మెదపడం లేదని ప్రశ్నించారు.కర్ల రాజేష్ మృతికి బాధ్యులైన పోలీసులపై చర్యలు తీసుకునే వరకు పోరాటం ఆగదని స్పష్టం చేశారు.ఫిబ్రవరి 5న సూర్యాపేటలో “ఛలో సూర్యాపేట”కు పిలుపునిస్తూ, మాదిగలతో పాటు ఇతర సామాజిక వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ అధికార ప్రతినిధి బొర్ర భిక్షపతి మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు వేల్పుల సూరన్న, ఎంఎస్పీ రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బాల చంద్రుడు,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు రాకేష్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ పోల్నెడి శ్రీనివాసరావు, బీజేపీ మండల అధ్యక్షులు విజయ్,గిరిజన హక్కుల సమితి నగేష్ రాథోడ్, జియాలుద్దీన్, గ్రామ అధ్యక్షుడు చింత్రియాల గోపి, గోవిందు, నరేష్ మాదిగ, బచ్చలకూరి ప్రసాద్, రవి,చి లక ఏసు, సురేందర్,ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఫిబ్రవరి 03న తుంగతుర్తికి మందకృష్ణ మాదిగ రాక

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, బోడ సునీల్ మాదిగ

**తుంగతుర్తి జనవరి 31 (జనంసాక్షి)**
ఫిబ్రవరి 3వ తేదీన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తుంగతుర్తి లో నిర్వహించే కర్ల రాజేష్ సంతాప సభ లో పాల్గొన నున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బోడ సునీల్ మాదిగ అన్నారు, శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు, కోదాడ పట్టణానికి చెందిన కర్ల రాజేష్ లాకప్ డేత్ కు కారకులైన చిలుకూరు మండల ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలని మరియు ఈ ఘటనలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని వెంటనే అరెస్ట్ చేసి తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, కర్ల రాజేష్ కుంటుంబానికి న్యాయం జరిగే వరకు పోరాటం ఆగదు అని అన్నారు, కావున తుంగతుర్తి మండలంలో అన్ని గ్రామాల నుంచి పెద్ద ఎత్తున మాదిగ మాదిగ ఉపకులాల తరలి రావాలని పిలుపు ఇచ్చారు, ఈ కార్యక్రమంలో వి హెచ్ పి ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి గడ్డం కాశీం ఎమ్మార్పీఎస్ తుంగతుర్తి మండల కో-ఆర్డినేటర్ బోట్ల మహేష్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు చెడుపాక గంగారాజు మాదిగ జిల్లా కార్యదర్శి కొండగడుపుల శ్రీను మాదిగ నాయకులు చందు, నాగేష్, సందీప్ యాసన్ శంకర్ తదితరులు పాల్గొన్నారు





# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటాం

### మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం కనుకుంట్ల బాబురావు

**భువనగిరి రూరల్, జనవరి 31(జనంసాక్షి)**
భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామంలో 8వ వార్డ్ మెంబర్ సందల మహేష్ అన్నగారైన సందల నరేష్ అకాల మరణం చెందినారు. వారి కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసి కాంగ్రెస్ పార్టీ తరపున రూ. 10,000/- ఆర్థిక సహాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుకుంట్ల బాబురావు పాల్గొని కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్త కుటుంబానికి బొల్లెపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మోడెపు శ్రీనివాస్ గౌడ్ ,రెడ్డి సంఘం అధ్యక్షులు జిట్టా కృష్ణా రెడ్డి , ఉదరి శంకయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కనకుంట్ల కొండల్, పద్మశాలి సంఘం అధ్యక్షులు చెరుకుపల్లి గోపి, కురమ సంఘం అధ్యక్షులు మాద సత్యనారాయణ, గుండు కృష్ణ, నల్లగొండ ప్రభాకర్, గండికోట యాదగిరి, చిట్యాల యాదయ్య, పోలేపాక యాదయ్య, ఊదరి మారయ్య, కనుకుంట్ల శ్రీనివాస్, గుంతకండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగడిపేట- పి.ఏ.పల్లి రోడ్ల వెంబడి ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలు తొలగింపు..!

### అంగడిపేట సర్పంచ్ చిరంజీవి కి కృతజ్ఞతలు తెలుపుకున్న వాహనదారులు

**పి.ఏ.పల్లి,జనవరి 31,(జనంసాక్షి )**
పి.ఏ.పల్లి మండలం అంగడిపేట గ్రామపంచాయతీ పరిధిలో రోడ్ల కి ఇరువైపుల ఉన్న పిచ్చి మొక్కలు, రోడ్డు కు అడ్డంగా ఉన్న చెట్లను జెసిబి సహాయంతో తొలగించే కార్యక్రమాన్ని అంగడిపేట గ్రామపంచాయతీ సర్పంచ్ రమావత్ చిరంజీవి చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగడిపేట- పి.ఏ.పల్లి కి వచ్చి పోయే వాహనదారులకు రోడ్ల వెంబడి పెరిగిన పిచ్చి మొక్కలు,చెట్లు ఏపుగా పెరిగి ఇబ్బందికరంగా మారాయని వారు తన దృష్టికి తీసుకురావడంతో తక్షణమే స్పందించి జెసిబి సహాయంతో అట్టిపిచ్చి మొక్కలను,చెట్లను తొలగించామని ఆయన అన్నారు.గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న ప్రజలు ఏ సమస్యనైనా తన దృష్టికి తీసుకొస్తే తక్షణమే పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అంగడిపేట గ్రామ పంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానని అన్నారు.ఆయన వెంట గ్రామస్తుడు మోతిలాల్,గ్రామ పంచాయతీ సిబ్బంది పేర్ల రత్నయ్య ఉన్నారు.







# వేములపల్లి కిరణ్ కుమార్ బాటలో యువతరం పయనించాలి

**సూర్యాపేట (జనంసాక్షి):**
ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రంలో వేములపల్లి కిరణ్ కుమార్ 35వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించారుఈ సందర్భంగా పీవైఎల్ రాష్ట్ర నాయకులు బండి రవి, పిడిఎస్ యు మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ మాట్లాడుతూ వేములపల్లి కిరణ్ కుమార్ యువజన సంఘాన్ని విస్తరించడం కోసం గ్రామాలలో తిరుగుతూ యువతరాన్ని కూడగట్టి పల్లెల్లో ప్రజా సంఘాలను నెలకొల్పడానికి విశేషంగా కృషి చేశారని అన్నారు.ఆయన స్ఫూర్తితో పీవైఎల్ బలోపేతం చేసేందుకు కృషి చేయాలని అన్నారు.యువతరాన్ని సమాజం కోసం,ప్రజల కోసం ఆలోచించేలా పోరాడేలా యువతరాన్ని చైతన్యవంతం చేసేందుకు ప్రగతిశీల యువజన సంఘం కిరణ్ కుమార్ స్ఫూర్తితో అనునిత్యం కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పీవైఎల్ నాయకులు పెద్దింటి అశోక్ రెడ్డి, దండి ప్రవీణ్, దుదిపాల ప్రవీణ్,మందడి శ్రీధర్, మధు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధార్థ హైస్కూల్ లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**సూర్యాపేట (జనంసాక్షి):**
జిల్లా కేంద్రంలోని సిద్ధార్థ హైస్కూల్ లో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు తమదైన శైలిలో పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు.విద్యార్థులు వివిధ పాత్రలను పోషించి, ఉపాధ్యాయుల,విద్యార్థుల మెప్పును పొందారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ అండ్ హెచ్ఎం ఎం.హనుమంతరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. అనుకున్న లక్ష్యాన్ని చేరే వరకు విశ్రమించవద్దని అన్నారు.అనంతరం ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థులను అభినందించి బహుమతులను అందజేశారు.విద్యార్థుల పలు వేషధారణలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# యాదాద్రి భువనగిరి జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ సమావేశం

**భువనగిరి, జనవరి 31(జనంసాక్షి)**
ఫిబ్రవరి 12న దేశవ్యాప్త కార్మికుల సమ్మెను జయప్రదం చేయాలని భారత రాష్ట్ర ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల మారయ్య ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ బిజెపి కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాల నిరసిస్తూ 2026 ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం పాల్గొని జయప్రదం చేయాలని యాదాద్రి జిల్లా పరిధిలోని కార్మికులకు పిలుపునివ్వడం జరిగింది కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ రద్దు చేయాలి అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేయడం జరిగింది. కార్మికులందరూ సమ్మెలో పాల్గొని తన హక్కుల సాధనకై కార్మిక సంఘాలు ఇచ్చే పిలుపులో భాగస్వాములు కావాలని మాట్లాడడం జరిగింది. ఈ సమావేశం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఢిల్లీ మాధవరెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు బి ఆర్ టి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు సిరివెళ్ల ప్రభాకర్, ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సంతోష్, మున్సిపల్ యూనియన్ అధ్యక్షులు నరేష్, బిఆర్ఎస్ పార్టీ భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ ఆంజనేయులు, భువనగిరి పట్టణ బిఆర్టి నాయకులు పాల్గొనడం జరిగింది.



# అంబరాన్నంటిన క్రీడా సంబురం








- స్మార్ట్ కిడ్జ్ స్పోర్ట్స్ మీట్ ను ప్రారంభించిన జిల్లా క్రీడా అధికారి సునీల్ రెడ్డి
- పోటాపోటీగా విద్యార్థుల ఆటల పోటీలు
- క్రీడా స్ఫూర్తిని చాటిచెప్పిన స్మార్ట్ కిడ్జ్ చిన్నారులు

**ఖమ్మం, జనవరి 31 , (జనంసాక్షి) :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం క్రీడా సంబురాలు అంబరాన్నంటాయి. పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య ప్రత్యక్ష పర్యవేక్షణలో నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ విద్యార్థుల క్రీడా నైపుణ్యాలను వెలికితీసాయి. తొలుత ముఖ్య అతిథి జిల్లా క్రీడాబివృద్ధి అధికారి తుంబూరు సునీల్ రెడ్డి క్రీడాజ్యోతిని వెలిగించి రంగురంగుల బెలూన్లను ఆకాశంలోకి ఎగరవేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డివైఎస్‌డిఓ సునీల్ రెడ్డి మాట్లాడుతూ క్రీడా స్ఫూర్తితో అన్ని రంగాలలో ఉన్నత స్థాయిలో రాణించాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. చదువుతోపాటు క్రీడల్లోనూ ప్రోత్సహించడానికి పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న స్పోర్ట్స్ మీట్ పట్ల అభినందనలు తెలిపారు. గెలుపోటములను స్ఫూర్తిగా తీసుకొని క్రీడల్లో రాణించాలని కోరారు.స్మార్ట్ కిడ్జ్ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి, జిల్లాస్థాయి క్రీడా పోటీలలో పతకాలు సాధించడం హార్వనీయమన్నారు. ఇదే స్ఫూర్తితో ఇకముందు ఉన్నత స్థాయి క్రీడా వేడుకలలో నైపుణ్యాలను ప్రదర్శించాలని ఆకాంక్షించారు. పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ విద్యార్థుల క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి ప్రతి సంవత్సరం లాగానే ఈసారి కూడా వార్షిక స్పోర్ట్స్ మీట్ ను నిర్వహిస్తున్నామన్నారు. ఈ పోటీలలో పాఠశాలలోని అన్ని తరగతుల విద్యార్థులు దాదాపు 270



మంది వివిధ పోటీలలో తమ సత్తా చూపుతున్నారని పేర్కొన్నారు. చదువుతోపాటు అన్ని రంగాలలో తమ పాఠశాల విద్యార్థులను ఉన్నతంగా రాణించేలా తీర్చిదిద్దుతున్నామని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు వివిధ క్రీడలలో నిర్వహించిన పోటీలలో విద్యార్థులు పోటాపోటీగా పాల్గొన్నారు. విద్యార్థులకు కబడ్డీ , కోకో, రన్నింగ్, లాంగ్ జంప్, హార్డిల్స్, మ్యూజికల్ చైర్, ఆబ్స్ట్రాకిల్ రేస్, బ్యాగ్ ప్యాకింగ్ రేస్, మ్యాథ్ రేస్, బాల్ అండ్ క్యాప్ రేస్, సాక్ రేస్, జిగ్ జాగ్ రేస్ , బాల్ కలెక్షన్ రేస్, ఫ్లెమింగో రేస్, లెమన్ అండ్ స్పూన్ రేస్, చికెన్ రేస్, క్యాచ్‌ది కోన్, కలెక్టింగ్ ద క్యాప్స్ రేస్, హెడ్ అండ్ హ్యాండ్ బ్యాలెన్సింగ్ క్యాప్‌ద కోన్ రేస్ తదిత ర క్రీడా పోటీలలో విద్యార్థులు తమ క్రీడా నైపుణ్యాలను ప్రదర్శించారు. స్పోర్ట్స్ మీట్ శనివారం సాయంత్రం వర కు నిర్వహించి విజేతలకు బహుమతి ప్రధానోత్సవం నిర్వహిస్తామని పాఠశాల చైర్మన్ చింతనిప్పు కృష్ణ చైతన్య తెలిపారు. ఈ స్పోర్ట్స్ మీట్ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింత నిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఫైన్ ఆర్ట్ ఫోటోగ్రఫీలో తంగేళ్ల ఉపేందర్‌కు జాతీయస్థాయి బహుమతి






**ఖమ్మం, (జనంసాక్షి) :** మాస్టర్ ఫ్రేమ్స్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫైన్ ఆర్ట్ ఫోటోగ్రఫీ జాతీయస్థాయి వర్క్‌షాప్ జనవరి 28, 29, 30 తేదీలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అల్లూరి సీతారామరాజు జిల్లా, మోతుగూడెంలో ఘనం గా జరిగింది. ఈ వర్క్‌షాప్‌లో ముదిగొండ మండలం, మాదాపురం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ తంగేళ్ల ఉపేందర్ ట్రెడిషనల్ విభాగంలో ప్రతిభ చూపి మూడవ బహుమతిని సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మారగాని వెంకట గారు తంగేళ్ల ఉపేందర్‌కు తమ చేతుల మీదుగా అవార్డును అందజేశారు. కార్యక్రమంలో ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఐ మార్క్ జగన్ గారు పాల్గొని విజేతలను అభినందించారు. జాతీయస్థాయిలో గ్రామీణ ప్రతిభ వెలుగులోకి రావడం సంతోషకరమని పలువురు అన్నారు.

## రెబల్స్ బెడద బుజ్జగింపులు సఫలమయ్యేనా

**కోదాడ, జనవరి 31(జనంసాక్షి):**మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా, కోదాడ మున్సిపాలిటీలో ప్రధాన పార్టీలైన కాంగ్రెస్, బిఆర్ఎస్ లకు తిరుగుబాటు రెబల్స్ అభ్యర్థుల భయం పొంచి ఉంది. మున్సిపాలిటీలోని 35 వార్డులకు గాను మొత్తం 333 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో కాంగ్రెస్ నుండి 152, బిఆర్ఎస్ నుండి 73, బిజెపి నుండి 28, టిడిపి 4, బీఎస్పీ 1, వామపక్షాలు 4, జనసేన 7, స్వతంత్ర అభ్యర్థులు 64 నామినేషన్లు వేశారు .టికెట్లు దక్కని ఆశావాహులు స్వతంత్రులుగా లేదా ఇతర మార్గాల్లో పోటీకి సిద్ధపడుతుండటంతో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకత్వాల్లో ఆందోళన నెలకొంది. రెబల్ అభ్యర్థుల వల్ల గెలుపు అవకాశాలు ప్రభావితం కాకుండా ఉండేందుకు బుజ్జగింపు చర్యలుచేపడుతున్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభంతో.. రైతులకు తీరనున్న కష్టాలు..!

**-పెద్దగట్టు విద్యుత్ కష్టాలకు చెక్.. రూ. 2.50 కోట్లతో సబ్ స్టేషన్ ప్రారంభించిన దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్**



**పి.ఏ.పల్లి, జనవరి 31,(జనంసాక్షి):** పి.ఏ.పల్లి మండలంలోని ఎల్లాపురం (పెద్దగట్టు) గ్రామ పరిసర ప్రాంతాల ప్రజల దశాబ్దాల విద్యుత్ కల నెరవేరింది.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సుమారు 2 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11KV విద్యుత్ సబ్ స్టేషన్‌ను దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ శనివారం అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నూతన సబ్ స్టేషన్ అందుబాటులోకి రావడంతో పెద్దగట్టు , చుట్టుపక్కల గ్రామాలకు లో-వోల్టేజ్ సమస్య తొలగి, స్థిరమైన విద్యుత్ అందుతుంది అని అన్నారు. సాగు నీటి కోసం భూగర్భ జలాలను వినియోగించుకునే రైతులకు అంతరాయం లేని విద్యుత్ అందడం వల్ల వ్యవసాయం లాభసాటిగా మారుతుంది అని అన్నారు.గృహ అవసరాలతో పాటు చిన్న తరహా పరిశ్రమలకు,విద్యార్థుల చదువులకు విద్యుత్ కోతలు లేని వాతావరణం ఏర్పడుతుంది అని ,ప్రతి గ్రామానికి,ప్రతి ఇంటికి మౌలిక వసతులు కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకే ఈ ప్రాజెక్టును ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేశాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సి.ఈ బాలస్వామి,డి.ఈ బాల్య,ఏ.డి.ఈ సైదులు,కాంట్రాక్షన్ ఏ.డి దీప్తి,ఏ.ఈ దేవుజీ నాయక్,సర్పంచ్ రమావత్ పద్మ నారాయణ నాయక్,వివిధ అనుబంధ సంఘాల నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు ,గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## 14 ఏళ్లుగా కళా సేవలో ‘సీతారామాంజనేయ కళాపరిషత్’

**రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో పౌరాణిక, జానపద, ఏకపాత్రాభినయ పోటీలు**

**మధిర జనవరి 31 (జనంసాక్షి):** సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో, రెండు తెలుగు రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) స్థాయి కళా పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గడ్డం సుబ్బారావు తెలిపారు. ఈ పోటీలలో ప్రధానంగా పౌరాణిక పద్యాలు, జానపద గేయాలు చారిత్రాత్మక ఏకపాత్రాభినయ అంశాలలో ప్రదర్శనలు జరుగుతున్నాయని తెలిపారు. అలాగే ప్రత్యేక ఆకర్షణగా ‘మోహిని భస్మాసుర’ నాటిక ప్రదర్శన కూడా నిర్వహించబడుతుంది అన్నారు. కళాకారులు ప్రదర్శించిన ఏకపాత్రాభినయం సన్నివేశాలు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. పోటీల్లో పాల్గొన్న కళాకారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. . గౌరవాధ్యక్షులుగా పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, కార్యదర్శిగా శ్రీ శ్రీనివాసరావు వ్యవహరిస్తున్న కార్యక్రమంలో భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి భరత్



విద్యాసంస్థల అధినేత శీలం వెంకట రెడ్డి మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు ప్రెస్ క్లబ్ ఉప కోశాధికారి శ్రీధర్ ప్రెస్ క్లబ్ సభ్యులు కృష్ణ ఫర్ తదితరులు పాల్గొన్నారు.

## మోహన్‌కు జాతీయస్థాయిలో బహుమతి






**ఖమ్మం, (జనంసాక్షి):** ఖమ్మం జిల్లా వాసి ఐమార్క్ జగన్ ఆధ్వర్యంలో మోతుగూడెంలో మూడు రోజులపాటు నిర్వహించిన జాతీయస్థాయి ఫోటోగ్రఫీ వర్క్‌షాప్‌లో భాగంగా నిర్వహించిన స్పాట్ కాంపిటీషన్‌లో ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురం గ్రామానికి చెందిన మోహన్ (ఎం క్లిక్స్) ట్రెడిషనల్ విభాగంలో కన్సోలేషన్ బహుమతి సాధించారు. ఈ వర్క్‌షాప్‌కు విశాఖపట్నానికి చెందిన ప్రముఖ ఫ్యాషన్ ఫోటోగ్రాఫర్ బి.కె. అగ్రవాల్, ఖమ్మం పట్టణానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ సి.ఎన్.సి. శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా పాల్గొ న్నారు. ఐదు రాష్ట్రాలకు చెందిన సుమారు 50 మంది ఫోటోగ్రాఫర్లు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొని ఫోటోగ్రఫీకి సంబంధించిన పలు సాంకేతిక మెళుకువలను నేర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవహరిం చిన రవికు మార్ (తెనాలి), ప్రసాద్ (విజయవాడ) గార్ల ఆధ్వర్యంలో మూడు విభాగాల్లో 15 మందికి అవార్డులు ప్రదానం చేయగా, భద్రాచలానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్ ఎస్.కే. షరీఫ్ మెమోరి యల్ అవార్డును కూడా జడ్జిమెంట్ చేశారు. అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకట గారు, కోశాధికారి తిరుపతిరావు గారు పాల్గొని విజేతలకు సర్టిఫికేట్లు, అవార్డులు అందజేశారు.

## 14 ఏళ్లుగా కళా సేవలో 'సీతారామాంజనేయ కళాపరిషత్'

### రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో పౌరాణిక, జానపద, ఏకపాత్రాభినయ పోటీలు



**మధిర జనవరి 31 (జనంసాక్షి):** సీతారామాంజనేయ కళాపరిషత్ ఆధ్వర్యంలో, రెండు తెలుగు రాష్ట్రాల (ఆంధ్రప్రదేశ్, తెలంగాణ) స్థాయి కళా పోటీలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గడ్డం సుబ్బారావు తెలిపారు.ఈ పోటీలలో ప్రధానంగా పౌరాణిక పద్యాలు, జానపద గేయాలు చారిత్రాత్మక ఏకపాత్రాభినయ అంశాలలో ప్రదర్శనలు జరుగుతున్నాయని తెలిపారు.అలాగే ప్రత్యేక ఆకర్షణగా 'మోహిని భస్మాసుర' నాటిక ప్రదర్శన కూడా నిర్వహించబడుతుంది అన్నారు. ఎకళాకారులు ప్రదర్శించిన ఏకపాత్రాభినయం సన్నివేశాలు ప్రేక్షకులను ఎంతో ఆకట్టుకుంటున్నాయని తెలిపారు. పోటీల్లో పాల్గొన్న కళాకారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. . గౌరవాధ్యక్షులుగా పుతుంబాక శ్రీకృష్ణ ప్రసాద్, కార్యదర్శిగా శ్రీ శ్రీనివాసరావు వ్యవహరి స్తున్న కార్యక్రమంలో భద్రాచలం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ ఐలూరి వెంకటేశ్వర రెడ్డి భరత్ విద్యాసంస్థల అధినేత శీలం వెంకట రెడ్డి మధిర ప్రధాన ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు నాళ్ల శ్రీనివాసరావు ప్రెస్ క్లబ్ ఉప కోశాధికారి శ్రీధర్ ప్రెస్ క్లబ్ సభ్యులు కృష్ణ ఫర్ పాల్గొన్నారు.

## స్ర్కూటినీ ఎఫెక్ట్ చండూరులో ఇద్దరు అవుట్ !

**బరిలో 115 మంది అభ్యర్థులు**



**చండూరు జనవరి 31 (జనంసాక్షి):** స్కూటీలో ఇద్దరు తిరస్కరణ మున్సిపోల్స్ ఎన్నికల్లో భాగంగా చండూరు మున్సిపాలిటీలో 117 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. శనివారం రోజున స్కూటీని సమయానికి కాంగ్రెస్ పార్టీ 01, ఇతర పార్టీ అభ్యర్థి 01 నామినేషన్లు తిరస్కరించడం జరిగిందని అధికారులు తెలిపారు. బరిలో ప్రస్తుతానికి 115 మంది అభ్యర్థులు ఉన్నారు.

# అవినీతికి కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ



**మధిర, జనవరి 31 (జనంసాక్షి):** మధిర మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం జరిగిన విలేకరుల సమావేశంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మాట్లాడుతూ అవినీతి కమిషన్లకు కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ అని ఈ విషయాన్ని స్వయంగా మీ అధినాయకుడు కుమార్తె పత్రికాముఖంగా ప్రకటించిన విషయం తాతా మధు గారికి గుర్తు లేదా అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఆర్థిక విద్యుత్ శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందిని విక్రమార్కపై మాట్లాడే స్థాయి తాత మధు కు కానీ బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కానీ లేదు అన్నారు. రాష్ట్రం లో మీ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వకుండా అణచి వేశారని మహిళలంటే చులకన భావన బిఆర్ఎస్ పార్టీలో ఉందని మధిర ప్రాంతం నుంచి ఒక మహిళ రాజకీయ ఎదుగుదల చూడలేకనే నిందారోపణలు చేస్తున్నారని అన్నారు. మధిర మున్సిపాలిటీ అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని తెలిసి బిఆర్ఎస్ పార్టీ నుంచి కౌన్సిలర్ పదవికి పోటీ చేయ డానికి భయపడుతూ తప్పుకుంటున్నారని, కాంగ్రెస్ పార్టీ ఎవరినీ భయపెట్టాల్సిన అవసరం కానీ డబ్బు పెట్టి కొనవలసిన అవసరం కానీ లేదని అన్నారు. పది సంవత్సరాలు మున్సిపాలిటీలో ఒక్క పని కూడా చేయకుండా నిధులను పక్కదారి మళ్లించిన బిఆర్ఎస్ పార్టీ ఆనాడు మధిర మున్సిపాలిటీ అభివృద్ధి చేసి ఉంటే ఈరోజు మధిర మున్సిపాలిటీ ఇంత దీనస్థితి లో ఉండేది కాదు అన్నారు. మధిరలో బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి చేసింది ఏమీ లేదని వారు చెప్పుకుంటున్న అభివృద్ధి పథకాలు అన్ని ఎమ్మెల్యే గా, ప్రతి పక్షనాయ కుడు గా మల్లు భట్టి విక్రమార్క తీసుకొచ్చినవేనని అన్నారు. ఈనాడు ఏ మొహం పెట్టుకుని మధిర మున్సిపాలిటీలో ఓటు అడుగుతున్నారని ప్రశ్నించా రు.. మధిరలో ఓటు అడిగే హక్కు ఒక్క కాంగ్రెస్ పార్టీకే ఉందని మధిర అభివృద్ధి మల్లు భట్టి విక్రమార్కతోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని మధిరను అభివృద్ధి చేయగల దమ్మున్న నాయకుడు మల్లు భట్టి విక్రమార్క అని అన్నారు.ఈ సమావే శంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చావా వేణు మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చిరామయ్య మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, పులిబండ్ల చిట్టిబాబు, పత్తేపరపు సంగ య్య, ఆవుల కిరణ్ నాయకులు సువర్ణ కంటి రామ కృష్ణ, మైలవరపు చక్రి, షేక్ గౌసుద్దీన్ మొదలగువారు పాల్గొన్నారు.

## దాతృత్వాన్ని చాటుకున్న సర్వారం గ్రామస్తులు



**గరిడేపల్లి, జనవరి 31 (జనంసాక్షి):** ప్రాథమికోన్నత పాఠశాల సర్వారంలో విద్యార్థిని విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు అనువుగా ఉండేందుకు గరిడేపల్లి మాజీ ఎంపీపీ బీమపంగు సోమమ్మ పేరు మీదుగా కుమారుడు భీమపంగు శ్రీను తన సొంత ఖర్చులతో సుమారు ఒక లక్ష రూపాయలు ఖర్చు చేసి డైనింగ్ హాలును నిర్మించి జనవరి 26 రోజు గ్రామ పెద్దల సమక్షంలో ప్రారంభోత్సవం చేశారు. ఈ విధంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల శ్రేయస్సు కోసం తమ దాతృత్వాన్ని చాటుకున్న బీమపంగు సోమమ్మ కుమారుడు శ్రీను ను పాఠశాల హెచ్ఎం మేకల రాజారా వు ఉపాధ్యాయుల బృందం సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు ఎం గోవిందు, బి సైదులు , మల్లారెడ్డి, వెంకటేశ్వర్లు, కోటేశ్వరి, గ్రామ సర్పంచ్ చింతకాయల వినోద నాగేశ్వరరావు , ఉప సర్పంచ్ కందుల పద్మా నాగిరెడ్డి , మాజీ సర్పంచులు సాముల వెంకటరెడ్డి , కర్నాటి నాగిరెడ్డి , మాజీ ఎంపీటీసీ మైల సీతయ్య , వార్డు మెంబర్లు, పాఠశాల హెచ్ఎం,ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్లు, ఆరోగ్య సిబ్బంది, గ్రామ పెద్దలు, విద్యావంతులు, యువజనులు పాల్గొన్నారు.

## రామయ్యను దర్శించుకున్న ప్రపంచ రోటరీ క్లబ్ ప్రతినిధులు



**భద్రాచలం జనవరి 31 (జనంసాక్షి) :** దక్షిణ అయోధ్యగా బాసిల్లుతున్న భద్రాచలం పుణ్యక్షేత్రానికి ఇండియా, నేపాల్, శ్రీలంక, మాల్దీవ్స్, భూటాన్ తదితర దేశాల ప్రపంచ రోటరీ ఇంటర్నేషనల్ ప్రతినిధులు విచ్చేసి శ్రీ సీతారామచంద్రస్వామి దర్శిం చుకున్నారు. తొలుత వారిని రెండు తెలుగు రాష్ట్రాల రోటరీ జిల్లా- 3150 మాజీ గవర్నర్ డాక్టర్ భూశి రెడ్డి శంకర్ రెడ్డి, ఆలయ అధికారి సాయిబాబాలు సాదరంగా ఆహ్వానించారు. వారి వెంట డైరెక్టర్ లెఫ్టినెంట్ కల్నల్ రొ.కే పీ నగేష్ దంపతులు, స్థానిక రోటరీ నాయకులు డా. మడిపెద్ది రమేష్ బాబు, రోటరీ ఇన్ భద్రా నాయకు లు సాయిరామ్, హనుమంతరావు, సంపత్ తదితరులు ఉన్నారు.

## ఆత్మగౌరవానికి ప్రతీక సమ్మక్క సారక్క మహాజాతర

### రెయిన్బో పాఠశాల కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి




**కొండమల్లేపల్లి, జనవరి 31 (జనంసాక్షి):** కొండమల్లేపల్లి పట్టణ కేంద్రంలోని సాగర్ రోడ్డు లోగల రెయిన్బో ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన మహా జాతరగా పేరుగాంచిన సమ్మక్క సారక్క మహా జాతర విశిష్టత గురించి పాఠశాల విద్యార్థులకు ఉపన్యాసం నృత్యం రూపంలో గిరిజన ఆత్మగౌరవం సంస్కృతి సంప్రదాయాల స్వేచ్ఛ భావాలను వివరించారు. ఆత్మగౌరవానికి ప్రతీకలుగా నిలిచే మేడారం సమ్మక్క సారలమ్మ మహాజాతర విశిష్టత సందర్భంగా కరస్పాండెంట్ ఆనంద్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతర తెలంగాణ కుంభమేళాగా పేరొందిన మేడారం మహాజాతర అన్నారు. గిరిజన ఆదివాసీ ఆచార సంప్రదాయాలతో నాలుగు రోజుల పాటు జరిగే ఈ పండుగను వన దేవతల మహోత్సవంగా జరుపుకుంటారని కోటిన్నరకుపైగా భక్తులు తరలివచ్చే ఈ జాతరకు రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా ఘనంగా ఏర్పాట్లు చేసిందని తెలిపారు. ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి ఫిబ్రవరి నెలలో వచ్చే పండుగని దేవతలను బంగారు ఆభరణాలు లేకుండా ప్రకృతి మధ్య పూజించే పండుగని కుల మత బేధాలు లేకుండా జరుపుకుంటారని గిరిజన నృత్యాలు వేషధారణల గురించి వివరించారు. సమ్మక్క సారక్క గిరిజనుల హక్కుల కోసం పోరాడి వీరమరణం పొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఫర్హీన్ సుల్తాన, బాలయ్య, సుష్మ, శ్రీలత, శైలజ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## స్మశాన వాటికకు బెంచీల వితరణ



**పెనుబల్లి, (జనంసాక్షి):** పెనుబల్లి స్మశాన వాటికకు స్థానిక కుటుంబాలు కొంతమంది వారి పెద్దల జ్ఞాపకార్థం బెంచీలను వితరణగా అందించారు. స్మశాన వాటికలో కర్మకాండలకు వచ్చిన వారి సౌకర్యార్థంవారి పెద్దల పేరుమీద ఈ బెంచీలను ఏర్పాటు చేయడం జరిగింది. నాగుల అభినవ్ జ్ఞాపకార్థం తల్లితండ్రి నవ్య రాజేష్. నాగుల బిక్షమయ్య లక్ష్మీదేవి జ్ఞాపకార్థం మనవళ్లు శ్రీనివాసరావు రాజేష్. నాగుల రాములు వరలక్ష్మి జ్ఞాపకార్థం కుమారుడు ఎన్వికే ప్రసాద్. మల్లెల్లమారేశ్వరావు జ్ఞాపకార్థం కుమారుడు ప్రవీణ్. నాగుల నాగేశ్వరరావు జ్ఞాపకార్థం భార్య కనకదుర్గ. నాగుల కృష్ణయ్య జ్ఞాపకార్థం భార్య భారతి,నాగుల వెంకటే శ్వర్లు లక్ష్మి జ్ఞాపకార్థం కుమార్తె సంధ్య రమేష్, నాగుల ఉమాలక్ష్మి జ్ఞాపకార్థం భర్త శ్రీనివాస రావు, కుక్కా సత్యం జ్ఞాపకార్థం కుమారుడు కృష్ణ, చిల్లపల్లి అబ్బుతరావు నాగరత్నం జ్ఞాపకార్థం కుమారుడు నరసింహారావు. కేదాశి వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం కుమారుడు అశోక్ అల్లుడు నరేంద్ర. నాగుల వెంకటేశ్వర్లు లక్ష్మీ జ్ఞాపకార్థం కుమార్తె సంధ్యా రమేష్ ,కేదాసి కృష్ణయ్య స్వరాజ్యం జ్ఞాపకార్థం కుమారుడు రాంబాబు, నాగుల లక్ష్మయ్య సుభద్ర జ్ఞాపకార్థం గోదా కృష్ణ కుమారి,మల్లెల వనజ, వంగా సంధ్య, మల్లెల విజయలక్ష్మి,నాగుల వెంకటనరసమ్మ బెంచీలను ఏర్పాటు చేశారు.

## సుందరయ్య మాస్టారుకు పదవి విరమణ శుభాకాంక్షలు



**టేకులపల్లి, జనవరి 31(జనంసాక్షి):** ఉపాధ్యాయ వృత్తిలో మూడు దశాబ్దాలకు పైగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని వివిధ పాఠశాలలలో అనేకమంది విద్యార్థినీ విద్యార్థులకు మంచి క్రమశిక్షణతో, బాధ్యతలతో కూడిన విద్యాబుద్ధులు నేర్పి భావి భారత పౌరులుగా తీర్చిదిద్ది,అనేకమందిని ప్రయోజకుల్ని చేసిన గొప్ప ఉన్నత భావాలు గల ఉపాధ్యాయుడు సుందరయ్య అలియాస్ సుందర్ పదవి విరమణ సందర్భంగా వారిని తెలంగాణ ప్రోగ్రాం టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) టేకులపల్లి మండల శాఖ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపిఎస్ లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాలలో టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు బానోత్ రామరాజు అధ్యక్షతన జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు గుగులోత్ హరిలాల్ నాయక్ మాట్లాడుతూ ప్రగతిశీల భావాలు,జానపద కళా నైపుణ్యం, సంగీత నైపుణ్యం కలిగి అనేకమంది విద్యార్థినీ విద్యార్థులకు సులభంగా,సరళంగా పాఠ్యాంశాలు అర్థమయ్యేటట్లు బోధించి,బోధనేతర విషయాలలో విద్యార్థులకు చక్కటి శిక్షణలు ఇచ్చి అనేకమందిని ప్రయోజకుల్ని చేసి వారందరి హృద యాలను గెలుచుకున్న ఆదర్శ ఉపాధ్యాయుడు సుందర్ అని కొనియాడారు. వీరు ఒక మంచి కళాకారునిగా ఉపాధ్యాయ లోకంలో మన్ననలు పొందారన్నారు. టిపిటిఎఫ్ జిల్లా సాంస్కృతిక విభాగానికి కన్వీనర్ గా పనిచేస్తూ సంఘంలో వారు ఉపాధ్యాయులకు అనేక సేవలు అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పూనెం సమ్మయ్య,జిల్లా కౌన్సిలర్ వాసం భాస్కరరావు,మండల ఉపాధ్యక్షులు పూనెం నాగేశ్వరరావు,మండల నాయకులు జి.రాంబాబు ఉపాధ్యాయులు, శంకర్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోచంపల్లి మున్సిపాలిటీలో నామినేషన్ల పరిశీలన పూర్తి

**59 నామినేషన్లు చెల్లుబాటు**

**భూదాన్ పోచంపల్లి, జనవరి 31 (జనంసాక్షి):** మున్సిపాలిటీలో నామినేషన్ల పరిశీలన బుధవారం పూర్తయింది. మొత్తం 13 వార్డులకు 84 నామినేషన్లు దాఖలుకాగా, వాటిలో 25 డబుల్ నామినేషన్లుగా గుర్తించారు. ఒక్క నామినేషన్ కూడా తిరస్కరించబడలేదు. డబుల్ నామినేషన్లు తొలగించిన అనంతరం 59 నామినేషన్లు చెల్లుబాటు అయ్యాయని, 59 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు ఒక్క విత్‌డ్రా కూడా నమోదు కాలేదని సహాయ ఎన్నికల అధికారి అంజన్ రెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, మజీద్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## “త్రివేణి” విద్యార్థుల సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి సేకరణ



**ఖమ్మం, (జనంసాక్షి):** దేశ రక్షణలో తమ ప్రాణాలను ఇచ్చిన అమర జవానుల యొక్క త్యాగాలను స్మరించుకుంటూ సైనిక సంక్షేమానికి తోడ్పాడుగా మన త్రివేణి విద్యాసంస్థలోని విద్యార్థులందరూ కలిసి, త్రివేణిలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులందరి వద్ద నుంచి వివిధ వర్గాల ద్వారా సాయుధ దళాల పతాక దినోత్సవ నిధి సేకరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ సైనికులు మాజీ సైనికులు మరియు వారి కుటుంబాల సంక్షేమం కోసం నిర్వహించే పతాక దినోత్సవ నిధి సేకరణ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు విధిగా భాగస్వా ములు కావాలని పిలుపునిచ్చారు. పాఠశాల డైరెక్టర్ శ్రీ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ సైనికులకి, జవానులకి, అలాగే రైతులకి సహాయం చేసే కార్యక్రమంలో త్రివేణి మేనేజ్మెంట్, త్రివేణి పిల్లలు ఎల్లప్పుడూ ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యా సంస్థల అధిపతి యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చింతలపాలెం మండలంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణుల నిరసన కార్యక్రమం



**చింతలపాలెం (జనంసాక్షి):** కెసిఆర్‌కి సిట్ నోటీసులు ఇవ్వడాన్ని విచార ణకు పిలవడాన్నీ తీవ్రంగా ఖండిస్తు న్నాం,తెలంగాణ రాష్ట్ర సాధకుడు, తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్య మంత్రి కెసిఆర్ ను ప్రతీకార కక్ష పూరితమైన రాజకీయాలలో భాగంగా రేవంత్ సర్కార్ విచారణకు పిలుస్తోంది ఆరు గ్యారెంటీలు అమలు చేయుట చేతకాక పరిపాలన వైఫల్యాన్ని కప్పిపుచ్చుకోవడానికి సింగరేణిలో జరిగిన ఆరువేల కోట్ల స్కాంను పక్కదారి పట్టించడా నికి ప్రజల దృష్టిని మళ్ళించడానికి ఈ నోటీసులు ఇవ్వడం జరిగింది ఈ నోటీసులు ఇచ్చి కేసీఆర్ ని విచారణకు పిలవడాన్ని నిరసిస్తూ చింతలపాలెం మండలంలో అన్ని గ్రామాలలో నిరసన ప్రదర్శనలు 01-02-2026 నాడు ఉదయం 11 గంటలకు ప్రభుత్వ దిష్టిబొమ్మల దహనం,బైక్ ర్యాలీలు లాంటి నిరసన ప్రదర్శనలు చేయవల సిందిగా బీఆర్ఎస్ పార్టీ చింతలపాలెం నాయకత్వం అందరూ సర్పంచులు,మాజీ ఎంపీటీసీలు,గ్రామ శాఖ అధ్యక్షులు తదితర ముఖ్య నాయకులందరూ తప్పకుండా ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా చింతలపాలెం బిఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు మధిర సత్యనారాయణ రెడ్డి కోరారు.

## స్వామివారిని దర్శించుకున్న డిఎస్పి

**మేళ్లచెరువు (జనంసాక్షి):** మండల కేంద్రంలోని శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామివారిని శనివారం కోదాడ డి.ఎస్.పి శ్రీనివాసరెడ్డి దర్శించుకున్నారు. ఆయనతో పాటుగా హుజూర్నగర్ సిఐ చరమంద రాజు, మేళ్లచెరువు ఎస్సై పరమేశ్వర్ కూడా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి నాగేళ్ళ శంబిరెడ్డి, ఆలయ ధర్మకర్త వరగాని నాగరాజు వారికి శాలువాలు కప్పి ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం ఈనెల 15 నుండి జరగనున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లపై డిఎస్పి శ్రీనివాసరెడ్డి కార్యనిర్వాహనాధికారి అడిగి తెలుసుకున్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని డి ఎస్ పి అన్నారు.



## మహిళా సమైక్య నూతన భవనానికి భూమి పూజ

### నాంపల్లి మండలంలోని పస్నూర్ గ్రామపంచాయతీ



**నాంపల్లి మండలం (జనంసాక్షి):** పరిధిలో గ్రామ మహిళా సమైక్య (విఓ) నూతన భవన నిర్మాణానికి ప్రభుత్వం 10 లక్షల రూపాయలు మంజూరు చేయడంతో గ్రామ నూతన సర్పంచ్ కాశిమల్ల గోవర్ధన్ భూమి పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాశిమల్ల గోవర్ధన్ మాట్లాడుతూ గ్రామానికి మహిళా సమాఖ్య భవనం మంజూరు కావడం అదృష్టంగా భావిస్తున్నామని గ్రామ ప్రజలందరికీ ముఖ్యంగా మహిళలకు సమావేశాలు ఏర్పాటు చేసుకోవడానికి, చక్కటి వసతి ఏర్పడుతుందని అన్నారు. తాను సర్పంచ్ గా ఎన్నికైన కొద్ది రోజులకే మహిళా సమాఖ్య వివో భవనం పనులు ప్రారంభించడం శుభసూచకమని, భవన నిర్మాణాన్ని శీఘ్రగతిన పూర్తి చేయించి మహిళలకు అందుబాటులోకి తెస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ యువ నాయకులు వీరమల్ల సందీప్ , గ్రామపంచాయతీ కార్యదర్శి, ఉప సర్పంచ్,వార్డు సభ్యులు , మహిళా సంఘం అధ్యక్షురాలు వీరమల్ల శైలజ సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక



**ఖమ్మం, (జనంసాక్షి) :** ఖమ్మం జిల్లాలోని టీఎన్జీవోస్ ఫంక్షన్ హాల్‌లో శనివారం తెలంగాణ అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా ఫోరమ్ ఎన్నికలు అత్యంత ఉత్సాహభరితమైన వాతావరణంలో నిర్వహించారు. ఈ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పెద్దినేని రాధాకృష్ణమూర్తి వ్యవహరించి, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించి ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఈ ఎన్నికల్లో జిల్లా అధ్యక్షుడిగా ఎం.డి. జానీ బాబా (ఏఈవో -- కుసుమంచి) ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం మూడు సంవత్సరాల కాలపరిమితి వరకు కొనసాగుతుందని ఎన్నికల అధికారి తెలిపారు. జిల్లా అధ్యక్షుడితో పాటు జిల్లా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా టీఎన్జీవోస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ విస్తరణ అధికారుల సమస్యల పరిష్కారానికి, అసోసియేషన్ బలోపేతానికి నూతన కార్యవర్గం శక్తివంచన లేకుండా కృషి చేయాలని సూచించారు. వ్యవసాయ విస్తరణ అధికారుల న్యాయమైన సమస్యల పరిష్కారానికి జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ ఎల్లప్పుడూ సంపూర్ణ మద్దతుగా ఉంటుందని తెలిపారు. యూనియన్ కార్యక్రమాలలో అధిక సంఖ్యలో పాల్గొని సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవోస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి జెడ్.ఎస్. జైపాల్ విజయకుమార్, టౌన్ ఉపాధ్యక్షుడు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

## చింతల్ తండా సర్పంచ్‌కు ఘనంగా సన్మానం..!



పి.ఏ.పల్లి మండలం చింతల్ తండా గ్రామ పంచాయతీ సర్పంచ్ కు గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇరిగి గణేష్ ఆధ్వర్యంలో అంగన్వాడీ సూపర్వైజర్,అంగన్వాడి ఆయాలు తదితరులు సన్మానించిన వారిలో ఉన్నారు.

## క్రిష్ణవేణీలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



**రామన్నపేట, జనవరి 31 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో శనివారం స్వపరిపాలన దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వివిధ పాత్రలు పోషించి అందరిని ఆకట్టుకున్నారు. ఉపాధ్యాయులు పాత్రలో తరగతి గదులలో తమ తోటి విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించి, తమ ప్రతిభా నైపుణ్యాలను ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ గా రింషా సదాఫ్, డిప్యూటీ కలెక్టర్ గా కె. గీతాంజలి, డి ఈ వో గా ఉమేమా బుస్రా, డిప్యూటీ డి ఈ వో గా అంతుల్ హాది, ఎండిఓ గా బి. ప్రతీక్ చారి, ఎమ్మారో గా ఎన్. జస్వంత్, కరెస్పాండెంట్ గా ఎం. రిషిత, ప్రిన్సిపాల్ గా బి. చైత్ర తమ పాత్రలను పోషించారు. అనంతరం జరిగిన సమావేశంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె వి ఎన్ ఎస్ మణి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రషీద్, మురళి, శ్రీనివాస్,మల్లేష్, అలీం, సత్తయ్య, ఉమా రాణి, మహాలక్ష్మి, పూనం దాస్, వినోద, లావణ్య, ఫారియా, విజయలక్ష్మి, కరుణ, కళ్యాణి, శ్వేతా, మమత, శ్రీలత, సంధ్య , మాధవి, ఎస్. ఉమారాణి, టి.లావణ్య, అనూష, నజియా, సరిత పాల్గొన్నారు.

## కంటైనర్‌ను ఢీకొన్న కెమికల్ ట్యాంకర్ డ్రైవర్‌కు తీవ్ర గాయాలు



**చౌటుప్పల్, జనవరి 31(జనంసాక్షి):** జాతీయ రహదారిపై శనివారం తెల్ల వారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ ట్యాంకర్ డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు . పోలీసుల తెలిపిన వివరాల ప్రకా రం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రా నికి చెందిన బరమ్ దేవ్ యాదవ్ (50) శనివారం తెల్లవారుజామున వైజాగ్ నుండి కెమికల్ లోడుతో కూడిన ట్యాంకర్ తీసుకుని హైదరాబాద్ బొల్లారంలోని డాక్టర్ రెడ్డి ల్యాబ్స్‌కు బయలుదేరాడు. ఉదయం 5:30 గంటల సమయంలో కైతపురం ఎక్స్ రోడ్డు సమీపానికి చేరుకోగా, ముందు వెళ్తున్న కంటైనర్ లారీ డ్రైవర్ ఎటువంటి సిగ్నల్ ఇవ్వ ఓకుండా ఒక్కసా రిగా బ్రేక్ వేశాడు. దీంతో వెనుక వస్తున్న ట్యాంకర్ వేగా న్ని నియంత్రిం చలేక కంటైనర్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద ంలో ట్యాంకర్ క్యాబిన్ ముందు భాగం పూర్తిగా ధ్వంసమైంది. ఈ ప్రమాద ంలో డ్రైవర్ బరమ్ దేవ్ కుడి కాలికి తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థాని కులు వెంటనే బాధితుడిని చికిత్స నిమిత్తం చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కాగా పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం అక్కడి నుండి హైదరాబాద్‌లోని ఉస్మానియా ఆసుపత్రికి తరలిం చారు. అదే కంపెనీకి చెందిన మరో డ్రైవర్ రూపేష్ రాజ్ భార్ ఇచ్చిన ఫి ర్యాదు మేరకు ఎస్సై భార్గవ్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం



**చౌటుప్పల్, జనవరి 31(జనంసాక్షి):** మండల పరిధిలోని ఆరెగూడెం స్టేజీ వద్ద శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. హైదరా బాద్ లోని టోలిచౌకి ప్రాంతానికి చెందిన మహమ్మద్ కాజా ఫయాజుద్దీన్ (35) తన సొంత ఊరైన నల్గొండకు తన తమ్ముడి బుల్లెట్ బైక్ పై బయలుదేరాడు. మధ్యాహ్నం 01:34 గంటల సమయంలో ఆరెగూడెం స్టేజీ వద్దకు చేరుకోగా, అదే సమయంలో ముందున్న లారీ డ్రైవర్ అకస్మాత్తుగా యూటర్న్ తీసుకున్నాడు. దీంతో వేగంగా వస్తున్న బుల్లెట్ బైక్ లారీని బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఫయాజుద్దీన్ కింద పడిపోగా, అతనికి ఛాతి లోపలి భాగంలో తీవ్రమైన గాయాలు అయ్యాయి .ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. బాధితుడిని చికిత్స నిమిత్తం స్థానిక చౌటుప్పల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడి తమ్ముడు మహమ్మద్ కాజా ఫహీము ద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ నర్సిరెడ్డి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## మున్సిపల్ ఎన్నికలపై అవగాహన



**హాలియా, జనవరి 31 (జనంసాక్షి):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో హాలియా పట్టణం బొడ్రాయి బజార్‌లోని వార్డు నెం. 1లో శాంతియు తంగా, సమస్యలేకుండా ఎన్నికలు నిర్వహించేందుకు అవగాహన సమా వేశం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఎస్సై సాయి ప్రశాంత్ ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సమావేశానికి సుమారు వంద మంది స్థానిక ప్రజలు హాజరయ్యారు. ఎన్నికల విధానం, ఎన్నికల నిబంధనలు, ప్రవర్తనా నియ మావళి అంశాలపై వారికి అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని, నిబంధనలకు విరుద్ధం గా వ్యవ హరించకూడదని సూచించారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజల సహకారం కీలకమని, ఎలాంటి అవాంఛనీయ ఘటన లకు తావివ్వకుండా అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు.

## అత్యంత వైభవంగా రేణుక-జమదగ్నిల కళ్యాణం



**కనగల్లు, జనవరి 31 (జనంసాక్షి):** మండలంలోని పగిడిమర్రి గ్రామంలో శ్రీ గోవిందాంబ సమేత శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్ర స్వామి, సీతారామ, లక్ష్మణ, ఆంజనేయ, రేణుక ఎల్లమ్మ ఆలయ వార్షికోత్సవంలో భాగంగా శనివారం జమదగ్ని-రేణుక ఎల్లమ్మ కళ్యాణాన్ని ఆలయ అర్చకులు గాదే ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో వేద మంత్రోత్సరాల నడుమ, సాంప్రదాయ రీతిలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించడం, భక్తులు దేవతామూర్తుల కళ్యాణాన్ని కనుల విందుగా తిలకించి, తలంబ్రాల బియ్యాన్ని సమర్పించుకున్నారు.. అనంతరం గ్రామ ప్రజలు ఇంటింటి బోనాలను తీసి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించి తమ మొక్కులను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నాగవెల్లి నాగమణి సైదులు, మాజీ సర్పంచులు గోలి నర్సిరెడ్డి, గోలి జగాల్ రెడ్డి, అవుట రవీందర్, సుంకిరెడ్డి కృష్ణారెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12 సమ్మెను జయప్రదం చేయాలి

### ఐఎఫ్‌టీయు నాయకులు పోతగళ్ల నరసింహ



**భూదాన్ పోచంపల్లి, జనవరి 31 (జనంసాక్షి):** కేంద్ర ప్రభుత్వం ఏప్రిల్ 1 నుంచి అమలు చేయ నున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మి కుల హక్కులను కాలరాస్తున్నా యని ఐఎఫ్‌టీయు నాయకులు పోతగళ్ల నరసింహ విమర్శిం చారు. నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సమ్మె పై భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కోడ్ల అమలుతో 8 గంటల పని విధానం రద్దై, ఎక్కువ గంటలు పనిచేయాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అలాగే సమ్మెకు 60 రోజుల ముందే నోటీసు నిబంధన కార్మికుల పోరాట హక్కు ను హరి స్తుందన్నారు. లేబర్ కోడ్లను అడ్డుకోవాలంటే ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో కార్మికులు, పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఆరెకటిక సంఘం నూతన కమిటీ ఎన్నిక



**భూదాన్ పోచంపల్లి, (జనంసాక్షి):** భూదాన్ పోచంపల్లి మండలం ఇంద్రి యాల గ్రామంలోని సంకెళ్ల మైసమ్మ దేవాలయంలో ఆరెకటిక సంఘం సభ్యులు సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకు న్నారు. అధ్యక్షులుగా డబ్బికార్ గణేష్, ఉపాధ్యక్షులుగా డబ్బికార్ జగన్, ప్రధాన కార్యదర్శిగా డబ్బికార్ కాశీనాథ్, సహాయ కార్యదర్శిగా డబ్బికార్ సంతోష్, కోశాధికా రిగా డబ్బికార్ లింగోజి, గౌరవ అధ్యక్షులుగా డబ్బికార్ హరికిషన్, డబ్బికార్ ప్రేమ్‌కుమార్‌లను, సలహాదారుగా డబ్బికార్ సాహెష్‌ను ఎన్నుకు న్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సంఘ సభ్యులు శాలువా లతో సన్మానించి అభినందించారు.

## ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం



**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ సహజమని సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ సీహెచ్.హన్మంత రెడ్డి అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలో జరిగిన సూర్యాపేట మున్సిపాలిటీ ఆపరేటర్ గ్రేడ్ త్రీ ఇర్ల వెంకన్న ఉద్యోగ పదవి విరమణ మహోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడా రు.ఉద్యోగ బాధ్యతలలో ఉన్నప్పుడు చేసిన సేవలు పదవి విరమణ పొందిన రోజు గుర్తుకొస్తాయని అన్నారు.ఇర్ల వెంకన్న తనకు కేటాయించిన విధులలో అంకిత భావం, నిబద్ధతతో అందించిన సేవలు అభినందనీయమని అన్నారు.38 సంవత్సరాలుగా మున్సిపల్ వాటర్ సప్లై విభాగంలో అత్యున్నత సేవలు ప్రజలకు అందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఈ సత్యరావు, ఏఈ తిరుమలయ్య, టిపిఓ సోమయ్య, సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు వెలుగు వెంకన్న, షఫీ వుల్లా, వాటర్ సప్లై ఇన్చార్జ్ సయ్యద్ సమ్మి, ప్రసాద్, గుండు నాగరాజు, కనుకు రమేష్, తండు వెంకటేష్, దండు నాగరాజు,సోమమ్మ, గంగమ్మ, ఝాన్సీ పాల్గొన్నారు.

## జీపీఓపై దాడిని ఖండిస్తూ పోచంపల్లిలో నిరసన



**భూదాన్ పోచంపల్లి, (జనంసాక్షి):** మహబూబాబాద్‌లో గ్రామ పాలనా అధికారి (జీపీఓ)పై జరిగిన దాడిని ఖండిస్తూ భూదాన్ పోచంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో గ్రామ పాలనా అధికారులు, కార్యాలయ సిబ్బంది నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావుకు మెమోరండం అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, గ్రామ పాలన అధికారుల సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండ రాజేంద్ర కుమార్, డబ్బేటి కృష్ణయ్య, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఖయ్యూం, జ్యోతి, పారిజాత,మమత,వెంకటేష్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మీలా సత్యనారాయణ జయంతి వేడుకలు



**సూర్యాపేట (జనంసాక్షి):** ప్రముఖ వ్యాపారవేత్త, మాజీ మున్సిపల్ చైర్మన్ మీలా సత్య నారాయణ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గాంధీ నగర్ సమీపంలోని మామిడి తోటలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ కు సంబం ధించిన అన్ని కార్యాలయాలలో మీలా సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండీ మీలా మహదేవ్, కక్కిరేని చంద్రశేఖర్, ఉద్యోగులు,కార్మికులు పాల్గొన్నారు.

## కొలనుపాకలో మేరు సంఘం సమావేశం నూతన ఆలయ కమిటీ ఎన్నిక



**భువనగిరి, (జనంసాక్షి):** యాదాద్రి భువ నగిరి జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలోని శ్రీశ్రీశ్రీ జరగిరి శంకర దాసమయ్య మేరు మఠం ప్రాంగణంలో యాదాద్రి జిల్లా మేరు సంఘం ఆధ్వర్యం లో సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశానికి కుల పెద్దలు, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మేరు కులస్తులు, జిల్లాలోని వివిధ పట్టణాలు, మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూ తన ఆలయ కమిటీ ఎన్నికలు నిర్వహించగా, ఆలయ చైర్మన్‌గా వెంపటి రమేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. , అభివృద్ధి పనులను వేగవంతంగా చేపట్టి భక్తులకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని సమావేశంలో తీర్మానించారు.

# ప్రజల కోసం పరితపించే నాయకుడు కృష్ణారెడ్డి

## సంస్మరణ సభలో సీపీఎం, బీఆర్ఎస్ నేతలు



**కారేపల్లి, జనవరి31(జనంసాక్షి) :**
ప్రజల కోసం పరితపించే నాయుడు దాచేపల్లి కృష్ణారెడ్డి అని సీపీఐ(ఎం) రాష్ట్ర నాయకులు పీ.సోమయ్య, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తాతా మధు లు అన్నారు. కారేపల్లి మండలం గాదెపాడుకు చెందిన దాచేపల్లి కృష్ణారెడ్డి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. అయన సంస్మరణ సభ శనివారం నిర్వహించారు. ఈసభలో నాయకులు మాట్లాడుతూ అందరితో కలుపుగోలుగా ఉండే కల్మషం లేని వ్యక్తి అని కొనియాడారు. గాదెపాడు ప్రాంత ప్రజలకు ఏ సమస్య వచ్చినా దాని పరిష్కారంకోసం పట్టుబట్టి పని చేసేవారన్నారు. రైతాంగ సమస్యలపై ముందుడి పోరాటాలు నెరిపారని, చేపల సొసైటీ అభివృద్ధి కోసం పని చేశారన్నారు. కృష్ణారెడ్డి మృతి ఆయన కుటుంబానికే కాక ఈప్రాంతానికి తీరని లోటన్నారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బానోత్ చంద్రావతి, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండబోయిన నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కే.నరేంద్ర, మాజీ జడ్పీటీసీలు ముత్యాల సత్యనారాయణ, బానోత్ దేవ్లానాయక్, ఉన్నం వీరందర్, వాంకుడోత్ జగన్, సీపీఐ(ఎం) నాయకులు కేసగాని రామ్మూర్తి, ఎండి ఇస్మాయిల్, కొండబోయిన ఉమావతి, తుమ్మోజు రామ్మూర్తి, తలారి దేవప్రకాశ్, గడిపర్తి వీరభద్రరావు, కేలోత్ సూర్యకుమార్, నాగళ్ళ శ్రీనివాసరావు, కేసగాని ఉపేందర్ రావు, పోతర్ల నాగేశ్వరరావు, నానబాల మల్లయ్య, బీఆర్ఎస్ నాయకులు లాకావత్ గిరిబాబు, ముత్యాల వెంకటప్పారావు, దారావత్ మంగీలాల్, హన్మకొండ రమేష్, కాంగ్రెస్ నాయకులు అడ్డగోడ ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో ఆరాచక పాలక సాగిస్తున్న కాంగ్రెస్

## ప్రజలను వంచించిన రేవంత్ రెడ్డి - ఎమ్మెల్సీ తాతా మధు

**కారేపల్లి, జనవరి31(జనంసాక్షి) :**
తెలంగాణ రాష్ట్రంలో ప్రజల ఆకాంక్షను తుంగలో తొక్కి ప్రశ్నించిన వారిపై కేసులు పెడుతూ ఆరాచక పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి తాత మధు ఆరోపించారు. శనివారం కారేపల్లి క్రాస్ రోడ్ జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజలకిచ్చిన ఏ హామీని సక్రమంగా అమలు చేయని రేవంత్‌రెడ్డి ప్రజల ను తప్పుదారి పట్టించటానికి ఫోన్ టాపింక్ పేరుతో తెలంగాణ రాష్ట్ర సాధకుడు కేసీఆర్‌పై కక్షకట్టి వేధింపులకు పాల్పడుతుందన్నారు.రాష్ట్రంలో రైతులకు సక్రంగా యూరియా అందించలేని చాతగాని ప్రభుత్వముందన్నారు. రైతులకు రైతుభరోసా ఇవ్వక, రుణమాఫీ చేయక, ఖరీఫ్ బోనస్ ఇవ్వకుండా మోసం చేసిందన్నారు. రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం పోయి, రక్షస రాజ్యం వచ్చిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అరాచక చర్యలకు వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా జరిగే నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల,నియోజకవర్గ, జిల్లా,పట్టణ కేంద్రాలలో నిరసన ప్రదర్శనలు, రాస్తారోకోలు, మోటార్ బైక్ ర్యాలీలు, దిష్టిబమ్మల దహనం వంటి కార్యక్రమాలు చేపట్టాలని కార్యకర్తలను కోరారు. ఈ సమావేశంలో వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు చంద్రావతి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు ముత్యాల వెంకటప్పారావు, నాయకులు సిద్ధంశెట్టి నాగయ్య, షేక్ ఖాజావలి, షేక్ పాషా, షేక్ సైజన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దేవరపల్లి దయాకర్ రెడ్డి ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో పాల్గొన్న ఆర్డీఓ

## ○ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజం ○ దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి

**కొండమల్లేపల్లి, జనవరి 31 (జనంసాక్షి):**
గత 34 సంవత్సరాలుగా రెవిన్యూ శాఖలో అత్యుత్తమ సేవలు అందించి ప్రజలందరి మన్ననలు పొంది శనివారం పదవీ విరమణ పొందిన కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ దేవరపల్లి దయాకర్ రెడ్డి సుమతి దంపతుల శేష జీవితం సంతోషంగా గడపాలని, భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి ఆకాంక్షించారు. శనివారం మండల కేంద్రంలోని వివిఆర్ ఫంక్షన్ హాల్ లో సీనియర్ అసిస్టెంట్ దేవరపల్లి దయాకర్ రెడ్డి పదవీ విరమణ సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డిఓ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలకు నిజమైన గొప్ప సేవలు అందించినప్పుడే నిజమైన ఆత్మ సంతృప్తి కలుగుతుందన్నారు. ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ సహజమేనని అన్నారు. పదవీ విరమణ అనంతరం కూడా దేవరపల్లి దయాకర్ రెడ్డి ప్రజా సేవలో ఉత్సాహంగా ఉండాలని ఆకాంక్షించారు. 34 సంవత్సరాలుగా ప్రజలకు వారు చేసిన విలువైన విశిష్ట సేవలను కొని యాడారు. అనంతరం దేవరపల్లి దయాకర్ రెడ్డి సుమతి దంపతు లకు పదవీ విరమణ శు భాకాంక్షలు తెలుపుతూ శాలువా లతో ఘనంగా సన్మానించి అభినం దించారు. ఈ కార్య క్రమంలో దయాకర్ రెడ్డి కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, తహసిల్దార్లు నరేందర్, మధుసూదన్, నాయబ్ తహసిల్దార్ అయ్యుబ్ ఖాన్, ప్రశాంత్, ఆర్ఐలు శ్రీనివాస్, ఐశ్వర్య రెడ్డి, కరుణాకర్ రెడ్డి, సర్వేయర్ విజయలక్ష్మి, జూనియర్ అసిస్టెంట్లు సత్యనారాయణ, శ్రీనివాస్, సంగీత, కవిత, సుష్మ, జిపిఓలు నాగలక్ష్మి, అనిత, అనిల్, అయోధ్య, హమీద్, మల్లయ్య, కంప్యూటర్ కంప్యూటర్ ఆపరేటర్ మహేష్, నరేందర్, రికార్డు అసిస్టెంట్ నరసింహ, శంకర్, తదితరులు పాల్గొన్నారు.







# ముగిసిన సీఎం కప్ పోటీలు

## విజేతలకు బహుమతులు అందజేసిన అధికారులు

**కారేపల్లి, జనవరి31(జనంసాక్షి) :**
కారేపల్లి మండల స్థాయి సీఎం కఫ్ ఆటల పోటీలు శనివారంతో ముగిసాయి. కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం జరిగిన సీఎం కఫ్ పోటీలలో విద్యార్థులు ఉత్సహ వంతంగా పాల్గన్నారు. ఈపోటీలలో కబడ్డీ పోటీలు బాలుర విభాగంలో విన్నర్‌గా కొమ్ముగూడెం హైస్కూల్, రన్నర్‌గా మాధారం స్కూల్ లు విద్యార్థులు నిలిచారు. బాలిక కబడ్డీ పోటీలో ప్రధమ స్థానం కారేపల్లి మోడల్ స్కూల్, ద్వితీయ స్థానంలో ఏకలవ్యమోడల్ స్కూల్ నిలిచాయి. వాలీబాల్ బాలుర విభాగంలో సీతారాంపురం, సింగరేణి పాఠశాలల జట్లు మొదటి, రెండోవ స్థానాలలో నిలవగా, బాలికల విభాగంలో ప్రధమస్థానంలో ఏకలవ్య మోడల్ స్కూల్, ద్వితీయ స్థానంలో కేజీబీవీ లు నిలిచాయి. ఖోఖో లో బాలుర విభాగంలో సీతారాంపురం ప్రధమ, పేరుపల్లి ద్వితీయ స్థానాలలో నిలిచాయి. బాలిక విభాగంలో మొదటి బహుమతి ఏకలవ్య మోడల్ స్కూల్, ద్వితీయ బహుమతి డీఏవీ మాధారం స్కూల్స్ పొందాయి. ఈ పోటీలలో భాగంగా బాలురు, బాలికలకు వేరువేరుగా 100, 400 మీటర్లు రన్నింగ్ పోటీలు నిర్వహించారు. విజేతలకు తహసీల్దార్ అనంతుల రమేష్, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో దుగ్గిరాల జయరాజు, ఎస్సై బైరు గోపీలు లు బహుమతులు అందజేశారు. కబడ్డీలో ప్రధమ బహుమతి కోమట్లగూడెం జట్టును సర్పంచ్ కల్తి భద్రయ్య అభినందించారు.

# పుస్తక పఠనం ద్వారానే విద్య అభివృద్ధి చెందుతుంది :ప్రముఖ రచయిత, కవి, డాక్టర్ ఎర్ర హరికిషన్

**తుంగతుర్తి జనవరి 31 (జనంసాక్షి)**
పుస్తక పఠనం ద్వారానే విజ్ఞానం అభివృద్ధి చెందుతుందని, పుస్తకాలు బతుకు దెరువును ఇస్తాయని ప్రముఖ కవి, రచయిత డా. యర్ర హరికిషన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సాహితీ సమావేశంలో పాల్గొని మరో గ్రంథాలయ ఉద్యమం పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు, ఫిబ్రవరి ఒకటో తారీకు హైదరాబాదు నుండి అమరావతి వరకు జరిగే మరో గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు, మరో గ్రంథాలయ ఉద్యమ కమిటీ సభ్యులు, పిల్లలమర్రి పినవీరభద్ర కళాపీఠం గ్రంథాలయం వ్యవస్థాపకులు శీల అవిలేను మాట్లాడుతూ.. నెత్తిన పుస్తకాల మూట పెట్టుకొని గ్రంథాలయ ఉద్యమాన్ని చేపట్టి, దేశోద్ధారక గ్రంథమాల స్థాపించి సామాన్య ప్రజలలో పుస్తక పఠనం పట్ల గణనీయమైన కృషిచేసిన వట్టికోట ఆల్వార్ స్వామి స్ఫూర్తితో మరో గ్రంథాలయ ఉద్యమాన్ని రెండు రాష్ట్రాల్లో ముందుకు తీసుకెళు తున్నట్లు తెలిపారు, విద్యార్థులు, యువత సెల్ఫోన్ వ్యసనం నుండి బయటపడి పుస్తక పఠనం చేసే విధంగా ప్రయత్నం చేసే భాగంలో ఫిబ్రవరి 1 నుండి హైదరాబాదు నుండి అమరావతి వరకు మరో గ్రంథాలయ ఉద్యమ బస్సు యాత్ర నిర్వహిస్తున్నట్లు అందులో కవులు, కళాకారులు రచయితలు పాల్గొననున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 2వ తారీఖు మనం వికాస్ వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ అధ్యక్షతన ఎస్వి డిగ్రీ కాలేజీలో బస్సు యాత్రకు స్వాగతం పలుకుతూ సమావేశం ఏర్పాటు అవుతుందని, దానికి కవులు, రచయితలు, ఉపాధ్యాయులు, మేధావులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సాహితీ వేదిక అధ్యక్షులు శ్రీ గుండగాని శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీ మల్లెపాక రవీందర్ , కోశాధికారి తొట్ల సుధాకర్ , రింగు కృష్ణ జీ. కమలాకర్ , శ్రీ కాంత్, రమేశ్ , ప్రియ రంజన్ , శ్రీ సైదయ్య , శ్రీ మాచర్ల అనిల్ కుమార్ , మల్లయ్య , పలువురు కవులు కళాకారులు మరియు భాషోపాధ్యాయులు పాల్గొన్నారు.